## నిజాంపేట్ డివిజన్‌లో ఎమ్మెల్యే ప్రగతి యాత్ర



ప్రగతి యాత్రలో స్థానికులతో ఎమ్మెల్యే కెపి వివేకానంద్

నిజాంపేట్, మార్చి19 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం ఎమ్మెల్యే ప్రగతి యాత్రలో భాగంగా పలు డివిజన్‌లలో పాదయాత్ర చేస్తూ స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 20వ డివిజన్‌లోని కేజీఎం కాకతీయనగర్, ఎస్వీఎస్ ఆభరణ కాలనీలలో కోటి రూపాయలతో పూర్తి చేసిన ఎస్ఎన్‌డీపి నాలా పనులు, రూ.27లక్షలతో పూర్తి చేసిన భూగర్భ డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. డ్రైనేజీ పనులు పూర్తికావడంతో స్థానికులు సీసీ రోడ్డును ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే సీసీ రోడ్డు ఏర్పాటుకు 57లక్షల రూపాయల నిధులు మంజూరు చేశామని, త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి పరచి మోడల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, ఆగం రాజు, చిట్ల దివాకర్, విజయలక్ష్మి, వెంకటసుబ్బారావు, సుజాత, ఫ్లోర్ లీడర్ ఆగం పాండుమదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు రంగరాయప్రసాద్, సయ్యద్ సలీం, కొలన్ గోపాల్‌రెడ్డి, సతీస్, సతీష్‌రెడ్డి, సంధ్యారాణి, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఛాయా, ప్రదిమ, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి దూరం బౌద్ధనగర్ డివిజన్ : టీడీపీ



బౌద్ధనగర్‌లో పాదయాత్ర చేస్తున్న వల్లారపు శ్రీనివాస్ కుమార్

సికింద్రాబాద్, మార్చి 19 ప్రభాతవార్త : బౌద్ధనగర్ డివిజన్‌లో అభివృద్ధి కుంటుపడి సమస్యలు తాండవిస్తున్నాయని టీడీపీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్ కుమార్ తెలిపారు. డివిజన్‌లోని అంబానగర్, అల్లాడిరాజ్ కుమార్‌నగర్, ఈశ్వరిబాయినగర్ తదితర ప్రాంతాలలో టీడీపీ నేతలతో పాటు పాదయాత్ర జరిపి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అప్పటికప్పుడే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. రెండు, మూడు రోజులలోగా వాటిని పరిష్కరించకపోతే ఆందోళన కార్యాక్రమాలు జరుపుతామని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ టీడీపీ హాయంలో బౌద్ధనగర్ సమస్యల రహితంగా ఎంతో అభివృద్ధి చెరందిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక తొమ్మిది సంవత్సరాల నుండి అభివృద్ధి అడుగంటిపోయిందన్నారు. కార్పొరేటర్‌లు మారుతున్నారు తప్ప సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని చెప్పారు. డ్రైనేజీ, తాగునీరు. విధిదీపాల లాంటి సమస్యలే కాకుండా రోడ్లు దుర్భరంగా మారాయన్నారు. కొన్నిచోట్ల రోడ్లు వేసినప్పటికి ఎక్కడికక్కడ తవ్వేసి ఉన్నాయని అన్నారు. ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పాలకులు పట్టించుకోవడం లేదని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో మంద మల్లేష్, ప్రవీన్, పొట్టిశ్రీను, వెంకటస్వామి ఇతర నేతలు పాల్గొన్నారు.

## అర్ధనారీశ్వర పురస్కారాలతో పాటు సేవా శ్రేష్ఠ పురస్కారాల ప్రదానం



పురస్కారాలను ప్రదానం చేసిన దృశ్యం

చిక్కడపల్లి, మార్చి 19 ప్రభాతవార్త: ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్, మెంటర్ నడింపల్లి యమునా పాటల్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు-2023 ప్రదానోత్సవ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకట దీక్షితులు కళావేదికలో జరిగింది. ఈ సందర్భంగా అర్ధనారీశ్వర పురస్కారాలతో పాటు సేవా శ్రేష్ఠ పురస్కారాలను అందించి గౌరవించారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం, విశిష్ట అతిథులుగా సబిద మాడభూషి, ఆత్మీయ అతిథిగా తాడికొండ విజయకుమార్ తదితరులు పాల్గొని పురస్కారాలను అందించారు. బ్రహ్మశ్రీ ముదిగొండ శంకరశర్మ-లక్ష్మి, ఎన్.హేమలత-ముక్తీశ్వరరావు(విశ్రాంత ఐఏఎస్), అనూరాధ-సివిఎల్.నరసింహారావు, బసవరాజు శాంతిశ్రీ-బసవరాజు సుషీల్‌కుమార్, ఎం.శాంతికుమారి-ఎం.నాగరఘు, సువర్ణ-పద్మశ్రీ డాక్టర్ మల్లేశం, మంగళ్‌భట్-రాఘవ్‌భట్, జి.మాధవి-జిఎస్.కుమారస్వామి, కె.సుమరావు-కె.రాఘవేంద్రరావులకు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రేష్ట, ఎస్.కీర్త నృత్య ప్రదర్శనలు నిర్వహించగా విష్ణుప్రియ భరద్వాజ్ గానం చేశారు. కార్యక్రమానికి వ్యాఖ్యాత్రిగా శిల్పిక వ్యవహరించారు. ప్రముఖులచే సహజ ఆరోగ్యయోగ వారి సూర్యనమస్కారాల బుక్‌లెట్ విడుదల చేశారు.

## కత్తి పద్మ రాసిన 'చీకటి పువ్వు' స్త్రీల అసిత్వానికి ప్రతిరూపం



చీకటి పువ్వు పుస్తకాన్ని ప్రదర్శిస్తున్న ప్రముఖులు

సైఫాబాద్, మార్చి 19 ప్రభాతవార్త: స్త్రీ అస్తిత్వానికి ప్రతి రూపం 'చీకటి పువ్వు' పుస్త కమని పలువురు పలువురు వక్తలు కొనియాడారు. తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రచయిత్రి కత్తి పద్మ రాసిన చీకటి పువ్వు పుస్తక పరిచయ సభ ఆదివారం రవీంద్రభారతిలో జరిగింది. ఈ సభకు అధ్యక్షత వహించిన కె.శివారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పుస్తకంలోని కథలన్ని బాగున్నాయని కొనియాడారు. వాస్తవ పరిస్థితులను కథల రూపంలోకి తీసుకువచ్చారని చెప్పారు. పద్మ తన అనుభవాలను పుస్తక రూపంలో పొందుపరిచారని మహిళలను చైతన్యపరిచే విధంగా ఈ కథలు ఉన్నాయన్నారు. సీనియర్ పాత్రికేయులు సతీష్‌చందర్ మాట్లాడుతూ స్త్రీల అస్తిత్వం గురించి కత్తి పద్మ అద్భుతంగా రాశారని చెప్పారు. కథలు హృదయాలను అకట్టుకునే విధంగా ఉన్నాయన్నారు. వక్తలు కాత్యాయని, ఎ.కె.ప్రభాకర్, వసీరా మాట్లాడుతూ కథల్లో గోప్ప విషయాలు ఉన్నాయని, బాగా అర్థం చేసుకుంటే ఆనేక విషయాలు తెలుస్తాయన్నారు. కత్తి పద్మ మాట్లాడుతూ జానపద రీతిలో సాగే వారి అనుభవాల వల్లింపులే నాకు ఈ కథలు రాయాలనే సంకల్పాన్ని కలిగించాయని చెప్పారు.

## పల్లె నాగేశ్వరరావుకు ట్రస్టేడ్ అడ్వకేట్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు



హైకోర్టు సీనియర్ న్యాయవాధి పి.నాగేశ్వరరావుకు న్యాయవాది ట్రస్టేడ్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు

బేగంబజార్, మార్చి 19 ప్రభాతవార్త: తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికల్లో పోటి చేస్తున్న హైకోర్టు సీనియర్ న్యాయవాది పల్లే నాగేశ్వరరావుకు ట్రస్టేడ్ అడ్వకేట్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ.రాజారావు, జనరల్ సెక్రటరీ బి.సురేందర్‌కుమార్‌లు తెలిపారు. ఈమేరకు ఆదివారం అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదుల అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో అధ్యక్ష, పోటిలో ఉన్న నాగేశ్వరరావుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తీర్మానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎ.రాజారావు, బి.సురేందర్‌కుమార్‌లు మాట్లాడుతూ తెలంగాణ న్యాయ వాదుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఈనెల 31తేదిన జరిగే తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ఎన్నికల్లో తమ అసోసియేషన్‌తోపాటు మిగిలిన న్యాయవాదులందరూ నాగేశ్వరరావు ఓటు వేసి ఆయనను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ఈ దిశగా తాము కూడా మిగతా న్యాయవాదులకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు శివకుమార్, కోశాధికారి నరేష్, జాయింట్ సెక్రటరీ నీరజ్‌ఠాకూర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంపత్‌కుమార్, కార్యవర్గసభ్యులు లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్లను, కార్యర్తలను విస్మరించినందువల్లనే వైకాపాకు ఎదురు దెబ్బ

**ఓసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి**

సైఫాబాద్, మార్చి 19 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెడ్లును, పార్టీ కార్యకర్తలను పూర్తిగా విస్మరించినందువల్లనే వైఎస్ఆర్ పార్టీ ఓటమి చవి చూసిందని ఓసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి చెప్పారు. వైఎస్ఆర్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు తీవ్రంగా కృషి చేసిన పార్టీ కార్యకర్తలు, రెడ్డి సామాజికవర్గం వారు పూర్తిగా నిరాశ నిస్పృహలతో ఉన్నారని ఈ నేపధ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ తరుపున చురుకుగా పాల్గొనలేకపోయారని చెప్పారు. సామాజిక న్యాయం పేరుతో ఇతర వర్గాలకు ప్రాదాన్యత ఇచ్చి రెడ్లును పట్టించుకోకపోవడం వల్లనే తూర్పు, పశ్చిమ రాయలసీమ స్థానాల్లోని ఎన్నికల్లో స్పష్టంగా కనిపించిందన్నారు. వైఎస్ఆర్ పార్టీ నిత్యం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టిల జపం చేసినా ఆయా వర్గాల 90 శాతం ఓట్లు కలిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో ఎందుకు దారుణంగా ఓడిపోయిందో సమీక్ష చేసుకోవాలని కరుణాకర్‌రెడ్డి సూచించారు. కళ్యాణదుర్గం, పెనుగొండ తదితర నియోజకవర్గాలలో తెలుగుదేశం ప్రభుత్వంలో కంటే ప్రస్తుతం వైఎస్ఆర్ ప్రభుత్వంలోనే రెడ్లు, కార్యకర్తలు ఇబ్బందులకు, అణిచివేతలకు గురువుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ ఓటమిపై సమీక్షి ంచి కార్యకర్తలకు న్యాయం చేస్తే జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన విధంగా 175 స్థానాలలో విజయం ఖాయమని కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. జగన్ రెడ్లును ఎంత దూరం పెట్టినా పార్టీ పట్టించుకోకపోయిన జగన్ వైపు ఉంటారని ఆయన తెలిపారు.

## మునిపల్లెరాజు సాహిత్యం అభ్యుదయ భావాల ప్రకంపనలు

**విమర్శకులు వాడ్రేవు చిన వీరభద్రుడు**



పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న దృశ్యం

చిక్కడపల్లి, మార్చి 19 ప్రభాతవార్త: మునిపల్లెరాజు సాహిత్యం అభ్యుదయ భావాల ప్రకంపనలు అని ప్రఖ్యాత సాహితీవేత్త, విమర్శకులు వాడ్రేవు చిన వీరభద్రుడు అన్నారు. కథకునిగా రాజు భిన్న వర్గాల ప్రజల జీవితాలను వెలుగులోకి తెస్తే కవిగా ఉత్తమ కవులు బైరాగి, అజంతా, త్రిపుర వంటి వారితో సరిపోల్చతగిన వారని కొనియాడారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని గుండవరపు హనుమంత రావు కళావేదికలో కాన్యాస గ్రంధమాల నిర్వహణలో ప్రముఖ రచయిత సింహప్రసాద్‌కు మునిపల్లె రాజు సాహితీ పురస్కారం ప్రదానోత్సవ సభ ప్రముఖ కథకుడు విహారి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిధిగా చిన వీరభద్రుడు హాజరై పురస్కారాన్ని అందించి ప్రసంగించారు. సాహితీవేత్త సుధామ, రంజని సాహితీసమితి ఏ.రాధాకృష్ణ, మునిపల్లె కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి భోనాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే



అమ్మవారి ఆలయంలో భక్తులతో ఎమ్మెల్యే కెపి వివేకానంద్

జీడిమెట్ల, మార్చి19 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి లాల్‌సాహెబ్ గూడలోని కోటగుట్ట పెద్దమ్మ తల్లి భోనాల వేడుకలో ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకాంనద్ ముఖ్య అతిధిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి భోనాల వేడుకలో పాల్గొనడం ఆనందంగా ఉందని, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మద్దతు కోరిన రంగంపల్లి రాజు



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మద్దతు కోరుతున్న అంబర్‌పేట దేవస్థానం సేవా సమితి ఉపాధ్యక్షుడుగా పోటీ చేస్తున్న రంగంపల్లి రాజు

హైదరాబాద్, మార్చి 19 ప్రభాతవార్త : అంబర్‌పేట దేవస్థానం సేవా సమితి ఉపాధ్యక్షుడుగా పోటీచేస్తున్న సీనియర్ బిజెపి నాయకుడు రంగంపల్లి రాజు ఆదివారం కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన ముద్రించిన కరపత్రాన్ని కిషన్‌రెడ్డికి అందజేశారు. అనంతరం రంగంపల్లి రాజు మాట్లాడుతూ తనను గెలిపిస్తే అంబర్‌పేట మహంకాళి ఆలయం పరిధిలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

## దళితులకు మెరుగైన జీవన ప్రమాణాలను కల్పించేందుకు ప్రధాని కృషి



బిజెపి అధ్యక్షులు బండి సంజయ్‌ను సన్మానిస్తున్న టి.భా.జ.పా దళితమోర్చ ఉపాధ్యక్షులు ఓంప్రకాష్‌బిస్వా

గోషామహల్, మార్చి 19 ప్రభాతవార్త: దళితులకు మెరుగైన జీవన ప్రమాణాలను కల్పించేందుకుగాను దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. తెలంగాణ బిజెపి దళిత మోర్చ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో నాంపల్లిలోని రెడ్‌రోజ్ పంక్షన్‌హాల్‌లో బిజెపి దళిత మోర్చ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, జాతీయ బిజెపి దళితమోర్చ అధ్యక్షులు లాల్‌సింగ్ ఆర్యలను మోర్చ అధ్యక్షులు కొప్పుల భాష, ఉపాధ్యక్షులు ఓంప్రకాష్ బిస్వా, కార్పొరేటర్ డాక్టర్ సురేఖలు శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో దళిత మోర్చ బిజెపి నాయకులు కాంతికిరణ్, అంబేద్కర్, అనిల్‌కుమార్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్లను జాగ్రత్తగా చూసుకోవాలి

ఘట్‌కేసర్, మార్చి 19, ప్రభాతవార్త: మనిషికి నేత్రాలు అత్యంత ప్రధానమని ఎన్ఎస్ఆర్‌జిఐ డైరక్టర్ సివి. క్రిష్ణారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ లోని నల్ల నర్సింహ్మారెడ్డి అటానమస్ కళాశాలలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిభిరంలో ఆయన మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విన్ విజన్‌ఐ ఆసుపత్రి సహకారంతో విద్యార్థులకు, బోధన, బోధనేతర సిబ్బందికి కంటి పరీక్షలుచేశారు. తరచుగా కంటి పరీక్షలు చేయించుకుంటే ఏమైనా సమస్యలు వస్తే చికిత్స చేయించుకోవడం, చూపు లోపం ఉంటే కళ్ల జోళ్లు పొందాలని సూచించారు.

## మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి



7వ వార్డు తిరుమలగిరిలో వీరభద్ర స్వామి ఆలయంలో అన్నదానం చేస్తున్న శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 19 ప్రభాతవార్త: మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజిస్తే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని ఎస్.జి.ఎఫ్ ఛైర్మన్, బిఆర్ఎస్ నాయకులు ఎన్.శ్రీగణేష్ తెలిపారు. కంటోన్మెంట్ 7వ వార్డు తిరుమలగిరిలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఆకలి మంటలతో అలమటిస్తున్న నిరుపేదలకు అన్నదానం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు శ్రీగణేష్‌కు శాలువకప్పి ఘనంగా సత్కరించారు.

## టైప్ రైటింగ్ నిర్వాహకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : మర్రి రాజశేఖర్ రెడ్డి



బోయిన్‌పల్లిలో టైప్ రైటింగ్ సంస్థల సమావేశంలో ప్రసంగిస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, మార్చి 19 ప్రభాతవార్త: టైప్ రైటింగ్ నిర్వాహకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ముఖ్య మంత్రి కేసిఆర్ దృష్టికి తెచ్చి వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా తనవంతు కృషి చేస్తానని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని ఏర్పాటు చేసిన టైప్ రైటింగ్ నిర్వాహకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టైప్ రైటింగ్ నిర్వాహకుల సంఘం నేతలు సతీష్, వెంకటేశం, ఉపాధ్యక్షులు రామేశ్వర చారి, తిరుపతిరెడ్డిలతో పాటు ఓం ప్రకాశ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అంబర్‌పేట్ నియోజక వర్గ మేరు కుల కార్యవర్గం ఎన్నిక



హైదరాబాద్, మార్చి 19 ప్రభాతవార్త: అంబర్‌పేట్ నియోజక వర్గం పరిధిలోని అంబర్‌పేట్ నియోజక వర్గ మేరు కుల కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా దీకొండ సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి అరుణ్‌కుమార్, కోషాది కారిగా కాటారం శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిదంగా ఛీఫ్ అడ్వయిజర్‌గా వెంపటి మహేష్ తధితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మేరు రిజిస్టర్డ్ సంఘాల ఐక్యవేదిక జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మునిగాల రాము, కో...కన్వీనర్ సింగు విష్ణు, మేడిగ సంతోష్, లీగల్ అడ్వయిజన్ టి.రాజు, శాంతికుమార్, కె.ఎన్ స్వామి, మల్లేషం, కర్నె కె.శ్రీనివాస్, పి. శ్రీనివాస్, జి.పద్మయని, ఎం.వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్న విఎస్ఆర్

చిక్కడపల్లి, మార్చి 19 ప్రభాతవార్త: బిఆర్ఎస్ రాష్ట్ర నేత, విఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్‌రెడ్డి కొండగట్టు హనుమాన్ దేవాలయాన్ని స్థానిక నేతలతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఎస్ఆర్ వెంట నేతలు సిరిగిరి శ్యామ్, నేతా శ్రీనివాస్, రవియాదవ్ తదితరులున్నారు.

## టిఎస్‌పిఎస్‌సీ ప్రశ్నపత్రాల లీకేజీపై కాంగ్రెస్ నిరసన

ఘట్‌కేసర్, మార్చి 19, ప్రభాతవార్త: టిఎస్‌పిఎస్‌సీ ప్రశ్నాపత్రాల లీకేజీని నిరశిస్తూ ఆదివారం ఘట్‌కేసర్‌లో కాంగ్రెస్‌పార్టీ ఆందోళన నిర్వహించింది. టీపీసీసీ ఆదేశాల మేరకు గ్రూపు-1 పత్రాల లీకేజీపై మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కొద్దిసేపు రస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాయకులు నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే టిఎస్‌పిఎస్‌సీ ప్రశ్నాపత్రాలు లీకేజీ జరిగిందని మహేశ్‌గౌడ్ ఆరోపించారు.



అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆదివారం ఓ హోటల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభీవాణిదేవి, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి పి సుధ పాల్గొన్నారు. 16మంది మహిళలకు అవార్డులు అందజేశారు

## ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతో ఉపయోగం



గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన మాస్టర్స్

మెహిదీపట్నం, మార్చి 19, ప్రభాతవార్త : వరల్డ్ నకయామ షోటోకాన్ కరాటే డు ఇండియా 2వ నేషనల్ కరాటే కుంఫు చాంపియన్ షిప్ - 2023 కరాటే పోటీలను ఆదివారం గుడిమల్కాపూర్ న్యూ సత్య నారాయణ నగర్‌కాలనీలోని బి.ఎస్.కె ఫంక్షన్ హాల్‌లో టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ బి.నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరాధాకృష్ణ దేవాలయ చైర్మన్ ఎస్.బాలరాజ్, గ్రాండ్ మాస్టర్ టి. యమన్‌సింగ్, సీనియర్ మాస్టర్ అమర్‌సింగ్, బిజెపి కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఠాకూర్ అమర్ సింగ్, జియాగూడ మాజీ కార్పొరేటర్ మిత్ర కృష్ణ, బిఆర్ఎస్ యువ నాయకులు మిత్ర అభిషేక్, నాయకులు యాదయ్యలు హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కరాటే పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కరాటే నేర్చుకున్న ప్రతి ఒక్కరు తనను తాను రక్షించుకోవడంతో పాటు ఇతరులను రక్షించాలని కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృడత్వానికి ఉపయోగపడతాయన్నారు. నేడు విద్యార్థులతో పాటు విద్యార్థినీలు కూడా కరాటేని నేర్చుకోవడం సంతోషకరమన్నారు. కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ముఖ్య అతిథులు ప్రశంస పత్రాలతో పాటు మెడల్స్‌ను అందజేసిన అనంతరం నిర్వాహకులు అతిథులను శాలువాతో ఘనంగా సత్కరించి మెమోంటోలను అందజేశారు. విద్యార్థులకు కటాస్, కుమితే, వెపన్, గ్రూప్ కటాస్ విభాగాలకు పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడం జరిగిందని ఈ పోటీల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి 700 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు నిర్వాహకులు మాస్టర్ బి.నాగరాజు తెలిపారు.

## సిఎం పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారు: ఎమ్మెల్యే కాలేరు



లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేస్తున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, మార్చి 19 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజక వర్గంలోని ప్రజలు వివిద కారణాల వల్ల చికిత్సలు చేయించుకున్న వారికి సిఎం సహాయ నిధి నుంచి విడుదల చేసిన 3,85,600 రూపాయల చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గోల్నాక క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పేద ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో ఎవరికి ఆపద వచ్చిన సిఎం ముందు నిలబడి అండగా ఉంటున్నారని, సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతోమంది పేదలకు లబ్ధి చేకూరుతున్నదని ఆయన వివరించారు. అనంతరం ఆయన విశ్వబ్రాహ్మణ సంఘం నల్లకుంట డివిజన్ వారు రూపొందించిన నూతన సంవత్సరం ఉగాది క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

## స్వభావంతోపాటు శ్రమించే తత్వం ఉన్న వ్యక్తి సమాజంలో రాణిస్తారు



వెస్లీబాగ్‌లో నిర్వహించిన ఆత్మీయ సమేళ్మనంలో పాల్గొన్న జి.జి.వై.ఎఫ్.చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్

గన్‌ఫౌండ్రి, మార్చి 19ప్రభాతవార్త: సానుకూల స్వభావంతోపాటు శ్రమించే తత్వం ఉన్న సమాజంలో రాణిస్తారని గడ్డం గంగాధర్‌ఫౌండేషన్ చైర్మన్, గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. గడ్డం గంగాధర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఆదివారం వెస్లీబాగ్‌లో నిర్వహించిన ఆత్మీయ సమేళ్మనం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా కుటీర పరిశ్రమ ద్వారా ఉపాధి వారికి ఆర్దికంగా సహాయ సహకారాలను అందించడం జరుగతుందన్నారు. నిర్భయంగా, నిశ్చింతగా, గౌరవంగా తలెత్తుకుని జీవించే సదావకాశాన్ని కల్పిస్తున్నామన్నారు. సమీకరించి, సంఘటిత పర్చి, పరస్పర సహకారంతో, ఒకరికొకరం, చేయూత ఇచ్చేందుకుగాను ఫౌండేషన్ ముందు ఉంటుందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రశాంత్, నవీన్, మధుసూధన్, గడ్డం నవీన్, సల్మాన్‌రాజ్, ప్రవీన్‌వీలియం, టి.ప్రవీణ్, సుందర్‌రాజ్ ఆర్.ఎ.వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

## రూ.78 లక్షలతో సుందరయ్య పార్కు అభివృద్ధి

చిక్కడపల్లి, మార్చి 19 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో రూ.40లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ రాష్ట్రయువనేత ముఠాజైసింహా స్థానిక నేతలతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ నేతలు ఆర్.మోజెస్, మన్నెదామోదర్‌రెడ్డి, బబ్లూ(వెంకటకృష్ణ), వాకర్స్‌క్లబ్‌ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, హౌజ్‌ఫెడ్ డైరెక్టర్ అయిలినేని కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఇప్పటికే రూ.38లక్షలతో పార్కులో ఓపెన్‌జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీంతో పాటు వాకింగ్ ట్రాక్‌ను కూడా అభివృద్ధి చేశామన్నారు.

## 30నసీతారాముల శోభాయాత్రలో పాల్గొనాలి



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, మార్చి 19 ప్రభాతవార్త: 30వ తేదీన జరిగే శ్రీరామనవమి శోభయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీసీతారాముల వారి కృపకు పాత్రులు కావాలని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మిరామన్‌గౌడ్ చెప్పారు. ఈ మేరకు కార్పోరేటర్ క్యాంప్ కార్యాలయంలో ఆమె ఈ శోభాయాత్రకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా ర్యాలీ విఠల్‌వాడిలోని మెల్కోటి పార్కు నుంచి ప్రారంబమవుతుందని అక్కడ నుంచి వివిధ బస్తీల మీదగా కొనసాగి బోగ్గులకుంట హనుమాన్ వ్యాయమశాల వరకు సాగుతుందన్నారు. హిందూ బంధువులందరూ ఈ యాత్రలో పాల్గొని ఐక్యతను చాటాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు జి.రామన్‌గౌడ్, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పుస్తె శ్రీకాంత్



హైదరాబాద్ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు పుస్తె శ్రీ కాంత్‌ను సన్మానిస్తున్న పాతబస్తీ రేషన్ డీలర్లు

చార్మినార్, మార్చి 17 ప్రభాతవార్త : హైదరాబాద్ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన పుస్తె శ్రీ కాంత్‌ను ఆదివారం పాతబస్తీ సర్కిల్ మూడు రేషన్ డీలర్లు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్-3కు చె ందిన పలువురు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## బేగంపేటలో హాథ్‌సే హాథ్ జోడోయాత్ర



బేగంపేట లో హాథ్‌సే హాథ్ జోడో యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

బేగంపేట మార్చి 19,ప్రభాతవార్త : బేగంపేటలో ఆదివారం మూడు రంగుల కాంగ్రెస్ పార్టీ జెండాలు రెపరెపలాడాయి. సనత్‌నగర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.నాగేందర్ రాజు నేతృత్వంలో బేగంపేట డివిజన్ పరిధిలోని నూర్‌బాగ్‌లో హాథ్‌సే హాథ్ జోడో యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున తరలి వచ్చాయి. కాంగ్రెస్ జెండాల ను పట్టుకుని వీధులగుండా యాత్ర నిర్వహించారు. ఈ సంద ర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి గల్లీ నుంచి ఢిల్లీ వరకు బలమైన క్యాడర్ ఉందన్నారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అంటే ప్రత్యేక మైన అభిమానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు హాజీటోచర్, షంషుద్దీన్, ఇబ్రహీంపటేల్, వాజీద్ భాషా, విఠల్, శివలాల్, వేదప్రకాష్, మలిఖార్జున్ పెద్ద సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'యోధ స్వరాజ్యం యాదిలో' పుస్తకావిష్కరణ

చిక్కడపల్లి, మార్చి 19 ప్రభాతవార్త: 'యోధ స్వరాజ్యం యాదిలో' పుస్తకావిష్కణ కార్యక్రమం సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహిస్తున్నట్లు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దండ్యాల ఇందిర వివరించారు. ఆ రోజు మధ్యాహ్నం 12 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరై ఆవిష్కరిస్తారని, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బత్తుల హైమావతి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తలుగా ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి, పాత్రికేయులు కె.శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, ప్రముఖ విశ్లేషకులు తెలకపల్లి రవి, రచయిత్రి ఓల్గా, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టి.జ్యోతి తదితరులు పాల్గొంటారన్నారు. వందన సమర్పణ ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.అరుణజ్యోతి నిర్వహిస్తారని పేర్కొన్నారు.

## లఘుచిత్రాలకు ఆదరణ ఎప్పుడూ ఉంటుంది

చిక్కడపల్లి, మార్చి 19 ప్రభాతవార్త: లఘుచిత్రాలకు ఆదరణ ఎప్పుడూ ఉంటుందని వక్తలు పేర్కొన్నారు. సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావు నేతృత్వంలో కథ, మాటలు, పాటలు స్క్రీన్‌ప్లే, నిర్మాతగా 'దయ్యం మంచిది' వంటి లఘుచిత్రం ఎంతో గొప్పగా ఉందని, ప్రజలందరు ఇటువంటి చిత్రాలను ఆదరించాలన్నారు. ప్రముఖ దర్శకులు రేలంగి నర్సింహారావు దర్శకత్వ పర్యవేక్షణలో హార్ ఆర్ట్‌గ్యాలరీలో లఘుచిత్రంలో క్లైమాక్స్ సీన్ చిత్రీకరించే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌతమ్, మధు, స్రవంతి, జి.సత్యం, సౌమ్య, గౌతమ్ రాజ్, మాణిక్, టి.రామసత్యనారాయణ, ఎ.విజయకుమార్, ఎస్‌హెచ్‌ఆర్.ప్రసాద్, ఎస్.రాజు, భుజంగరావు తదితరులతో పాటు వర్మ కూడా పాల్గొన్నారు.

## అఖిలభారత ఆర్థోపెడిక్ డాక్టర్స్ తెలంగాణ శాఖ అధ్యక్షుడిగా డాక్టర్ విజయభాస్కర్‌గౌడ్

చిక్కడపల్లి, మార్చి 19 ప్రభాతవార్త: అఖిలభారత ఆర్థోపెడిక్ డాక్టర్స్ తెలంగాణ శాఖ అధ్యక్షుడిగా డాక్టర్ విజయభాస్కర్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఆదర్శ సంస్థల పక్షాన ఆదర్శకిరణం ప్రధాన సంపాదకులు వంగాల బాల్‌రాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందించే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సువర్ణ, డాక్టర్ శ్రీదేవి, జగన్నాథం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లి మార్కెట్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలి : హారిక, వేణుగోపాల్ రెడ్డి



మార్కెట్ వైస్ చైర్మన్ చింతల వేణుగోపాల్ రెడ్డిని సన్మానిస్తున్న మార్కెట్ చైర్మన్ హారిక, డైరెక్టర్లు నారాయణ, గిరిధర్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 19 ప్రభాతవార్త: బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు దేశంలో నెంబర్ వన్ మార్కెట్‌గా మార్చేందుకు డైరెక్టర్లు, ఉద్యోగులు, నాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మార్కెట్ చైర్మన్ హారిక ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ చింతల వేణుగోపాల్ రెడ్డిలు తెలిపారు. ఆదివారం బోయిన్‌పల్లి మార్కెట్ వైస్ చైర్మన్ చింతల వేణుగోపాల్ రెడ్డికి శాలువకప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ టి.ఎన్.శ్రీనివాస్, డైరెక్టర్లు గిరిధర్, బత్తుల నారాయణ, దేవులపల్లి శ్రీను, భాస్కర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించిన యువతి మరో యువకుడితో మాట్లాడుతున్నదని యువకుడి ఆత్మహత్య

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 19 ప్రభాతవార్త : ప్రేమించిన యువతి మరో యువకుడితో మాట్లాడుతున్నదని అనుమానంతో ఓ యువకుడు తీవ్ర మనస్తాపానికి గురై ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మధు కథనం ప్రకారం...బీహార్ రాష్ట్రానికి చెందిన రూపేష్ కుమార్ (25) బతుకు దెరువు కోసం మైలార్‌దేవ్‌పల్లి స్టేషన్ పరిధిలోని దానిమ్మ గుడిసెలు ప్రాంతానికి వచ్చి అద్దె ఇంట్లో ఉంటున్నాడు. రూపేష్ కుమార్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. కాగా రూపేష్ కుమార్ తాను ప్రేమించిన యువతి మరో యువకుడితో మాట్లాడుతున్నదని అనుమానం వచ్చింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన రూపేష్ కుమార్ తాను ఉంటున్న షెడ్‌లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు రూపేష్ కుమార్ మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు మృత దేహాన్ని అప్పగిం చారు. ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్, మార్చి 19 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 20వ తేదీ సోమవారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటలు వరకు పాతబస్తీలోని శివాజీనగర్, రక్షాపురం,అరుంధతీ కాలనీ,సాయిబాబా నగర్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేయ నున్నట్లు ఫలక్‌నుమా సిబిడి ఎడిఇ మధుసూధన్‌రెడ్డి తెలిపారు.

## సాయన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : ముప్పిడి మధుకర్



ఎమ్మెల్యే సాయన్నకు నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ నేతలు

అడ్డగుట్ట, మార్చి 19 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గానికి 15 సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని బిఆర్ఎస్ నాయకులు ముప్పిడి మధుకర్ తెలిపారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న మృతి చెంది నెల రోజులైన సందర్భంగా ఆదివారం రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ నాయకులు పి.కిరణ్ కుమార్, భాస్కర్ ముదిరాజ్, పెంట శ్రీహరి, శేఖర్ ముదిరాజ్, నర్సింగ్‌రావ్, పరశరామ్ తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## నృత్యం భారతీయ సంస్కృతికి ప్రతీకలు

**విశ్రాంత న్యాయమూర్తి బూర్గుల మధుసూదన్, నాట్యగురువు పసుమర్తి శేషబాబు**

చిక్కడపల్లి మార్చి 19 ప్రభాతవార్త: నృత్యం భారతీయ సంస్కృతికి ప్రతీకలుగా నిలుస్తాయని మల్కాజిగిరి కోర్టు విశ్రాంత జడ్జ్ బూర్గుల మధుసూదన్, యక్షగాన కంఠీరవ డాక్టర్ పసుమర్తి శేషబాబు అన్నారు. శివశక్తి ఆర్ట్స్ అకాడమి అధినేత, ప్రముఖ నాట్యాచార్యులు జిఎస్.వాసు ఆధ్వర్యంలో శ్రీ శోభకృత్ నామసంవత్సరం-2023 ఉగాది పురస్కారాలు, నంది పురస్కారాల ప్రదానోత్సవ సభ ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బూర్గుల మధుసూదన్, నాట్యగురువు పసుమర్తి శేషబాబు హాజరై సాంప్రదాయ నాట్యగురువులు కూచిపూడి నుంచి వి.రాధికా శ్రీనివాస్, డాక్టర్ కెవి.చిదానందకుమారి, ఎకె.రంజు ప్రవీణ, వడ్లమాని రమణకుమారి, భరతనాట్యంలో శ్రీనివాస ప్రత్యూత నరసింహన్, రశ్మి, విద్వాన్ మంజునాథ్ గోర్కల్(రాయచూర్), వెంకట్ చిన్నారావు(వైజాగ్)లకు అందించి గౌరవించారు.

## తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ పటిష్టంగానే ఉంది



యూసుఫ్‌గూడ, మార్చి 19, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ మూడు పట్టభద్రుల స్థానాలకు తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంతో వెంగళరావునగర్ టిడిపి అధ్యక్షులు మల్లిఖార్జున్ నాయుడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. వైఎస్ఆర్ సిపి పార్టీకి గడ్డుకాలం మొదలయిందని ప్రజలు మార్పు కోరుకుంటు న్నారని అందుకు నిదర్శనమే పట్టభద్రుల స్థానాలకు జరిగిన ఎన్నికల మూడు స్థానా లలో ఘనవిజయం సాధించడం గొప్ప విజయమని పేర్కొన్నారు. ఇందుకుగాను తెలంగాణ లో కూడా తెలుగుదేశం పార్టీ పటిష్టంగానే ఉందని రాబోయే రోజుల్లో పార్టీని ఘనప రుస్తూ పూర్వ వైభవం తీసుకువచ్చేలా నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో గోపిచిమిలి, శ్రావణ్, వినయ్, దొడ్డపనేని సతీష్, రఘుయాదవ్, అశోక్, సుమన్, మహేష్, గోవింద్, నారాయణ, తలసాని శ్రీకాంత్, ఆంజనేయులు, శివరామ్ ప్రసాద్, నాగేశ్వరావు, వెంకటరావు, జగదీష్, రామ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న పరేడ్ గ్రౌండ్‌లో టిడిపి బహిరంగ సభ

అడ్డగుట్ట, మార్చి 19 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27 నుంచి 29 వరకు మూడు రోజుల వరకు సమావేశాలను విజయవంతం చేసేందుకు టిడిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు ముప్పిడి గోపాల్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే తెలుగు రాష్ట్రాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ఈ నెల 29న పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించ తలపెట్టనున్న బహిరంగ సభకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ముప్పిడి గోపాల్ కంటోన్మెంట్ బోర్డు డిఈఓ కపిల్ గోయల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు నాగరాజు, చిన్నా, సాయిరెడ్డి పాల్గొన్నారు.

## తప్పిపోయిన పెంపుడు కుక్కను యజమానికి అప్పగించిన పోలీసులు



కుక్కను యజమానికి అప్పగిస్తున్న పోలీస్ సిబ్బంది

తార్నాక, మార్చి 19 ప్రభాతవార్త: తప్పిపోయిన పెంపుడు కుక్క డాబర్‌మెన్‌ను రెండు రోజుల పాటు గాలించి ఎట్టకేలకు తిరిగి దొరికించుకొని యజమానికి అప్పగించిన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం. హబ్సిగూడ స్ట్రీట్ నెం.1లో నివాసముండే స్టూడెంట్ ఆదిత్య ఎంతో ఇష్టంగా డాబర్‌మెన్ కుక్కను కొనుగోలు చేసి పెంచుకుంటున్నాడు. ఇదిలా ఉండగా ఈ నెల 17 ఉదయం అతను తన డాబర్‌మెన్‌ను ఇంటి ముందు వదిలిపెట్టి ఇంట్లోకి వెళ్లాడు. దీంతో సదరు కుక్క అక్కడి నుంచి మరో వీది కుక్కతో కలిసి పారిపోయింది. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన కుక్క యజమాని ఆదిత్య పిఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్సైలు లక్ష్మినారాయణ, రాజేంద్రన్‌లు సీసీ కెమెరాల ద్వార కుక్క ఆచూకి కనుకున్నారు. తప్పిపోయిన కుక్క తార్నాక హుడా కాంప్లెక్స్ వద్దకు వెళ్లింది అక్కడ ఓ వ్యక్తి దానిని ఆటోలో తీసుకొని అతను ఉండే మౌలాలీ ఆర్టీసీ కాలనికి తీసుకెళ్లాడు. సీసీ కెమెరాల ద్వార ఆటో నెంబర్ సహాయంతో కానిస్టేబుల్లు ప్రభాకర్, రమాకాంత్‌లు రెండు రోజుల పాటు గాలించి ఎట్టకేలకు కుక్కను పట్టుకొని కుక్కను చోరి చేసిన వ్యక్తిని పిఎస్‌కు పిలిపించారు. దీంతో పోలీసులు కుక్కను యజమాని ఆదిత్యకు అందజేయడంతో అతని సంతోషానికి అవదులులేకుండా పోయాయి. తన కుక్కను అప్పగించిన పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు చెప్పారు.

## లీకేజ్ అయి పెద్దఎత్తున అవకతవకలు జరిగాయి

**ఎంపి ఆర్.కృష్ణయ్య**



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్. కృష్ణయ్య, నీలా వెంకటేశం

హైదరాబాద్ మార్చి 19, ప్రభాతవార్త : నిరుద్యోగ యువత భవిష్యత్‌కు విఘాతం కలుగుతున్న టిఎస్‌పిఎస్‌సి వ్యవవహారంపై హైకోర్టు సిట్టింగ్ .జడ్జితో విచారణ జరిపించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం విద్యానగర్‌లో నిరుద్యోగ జెఎసి చైర్మన్ నీల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కృష్ణయ్య ముఖ్య అతిదిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఎస్‌పిఎస్సీ నిర్వహించిన గ్రూప్1 గ్రూప్2 తదితర పోటీ పరీక్షల్లో పేపర్ లీకేజ్ అయి పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని ఆరోపణలు వస్తున్న నేపధ్యంలో నిజానిజాలను బయటకు తీయడానికి హైకోర్టు సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ది ఉన్న 25 లక్షల నిరుద్యోగులకు సంబంధించిన ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని విచారణ చేయాలన్నారు. ఇప్పటికే రాజకీయాలు భ్రస్టు పట్టాయని రాజకీయాలను వ్యాపారాలుగా మలుచుకుని ఎంఎల్‌ఏలు, ఎంపిలు, మంత్రులంతా అక్రమాలకు పాల్పడుతూ వందల కోట్లకు ఎదిగిపోయారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై త్వరలోనే ప్రధాన మంత్రికి పిర్యాదు చేస్తామని కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గుజ్జ సత్యం, విద్యార్థి నాయకులు వేముల రామకృష్ణ, సి. రాజేందర్, కత్రి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి పదవిని తాడూరికి కేటాయించండి : తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం

హైదరాబాద్, మార్చి 19 ప్రభాతవార్త: గవర్నర్ కోటలో ఎంఎల్‌సి పదవిని కుమ్మర కులానికి చెందిన తాడూరి శ్రీనివాస్‌కు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అద్యక్షుడు కుమ్మరి బాలకృష్ణ ప్రజాపతి డిమాండ్ చేశారు. సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో వారు మాట్లాడుతూ కుమ్మరలకు 1000 ఎకరాలు కేటాయించి ఇండస్ట్రీయల్ పార్కుగా తీర్చిదిద్దాలన్నారు. కుమ్మరులకు అత్యాధునిక పరికరాలు అందజేసి ఉచితంగా కరెంట్ ఇవ్వాలన్నారు .50 సంవత్సరాలు దాటిని కులవృత్తి దారునికి రూ.3 వేలు పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్‌చేశారు. ప్రతి దేవాలయాలవద్ద కుండల దుకాణం ఏర్పాటుచేసే విధంగా ప్రభుత్వం చొరవచూపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లెలిజాల పావని ప్రజాపతి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ వికాశ్ పరిషత్‌లో ఉగాది పద్యవసంతం



పద్యవసంతంలో పాల్గొన్న కళాకారులు

మూసాపేట, మార్చి 19, ప్రభాతవార్త : కూకట్‌పల్లిలోని భారత్ వికాశ్ పరిషత్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వార రాబోవు ఉగాది సందర్భంగా పద్యకళాకారుల ఆధ్వర్యంలో ఆదివారం పద్యవసంతం నిర్వహించారు. భారత్ వికాశ్ ఆధ్వర్యంలో ప్రతీఏట ఉగాది సందర్భంగా నిర్వహించినట్లే ఈ సారి కూడా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత పద్యకళాకారులు, అలనాటి మహాకవుల పద్యమదురిమను రసాత్మకంగా ఆలపించి ఆహుతులను అలరించారు. పోతన పద్యాలను డా.ఓంప్రకాశ్, విశ్వనాథవారి పద్యాలను ఆచార్య వేణు, సంధ్య, కరుణశ్రీ పద్యాలను సరస్వతి రామశర్మ, జాషువ పద్యాలను ఘంటశాల రాధామోహన్ వివరించడం జరిగింది. తెలుగు భాషలోని చమత్కారాలను చాటువులను మావూదూర్ సూర్యనారాయణ మూర్తి వివరించడం జరిగింది. సభకు వచ్చిన పద్యకళాకారులు అందరూ పాత పద్యాలను సభలో వినిపించి సభికులను వోలలాడించారు. ముఖ్యంగా ఉగాది పంచాంగం చెప్పిన ఆచార్య ముదిగొండ శివప్రసాద్ ఈ సంవత్సరం తెలంగాణ ప్రజల ఆరోగ్య, రాజకీయ, వాతావరణ విషయంలో భవిష్యవాణి వినిపించి ప్రేక్షకుల సందేశాలను తీర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవ సమితి చైర్మన్ సి.హెచ్.హనుమంతరావు, అశ్విని సుబ్బారావు ముఖ్య ప్రసంగం చేయడం జరిగింది. భారత వికాస్ సమితి సభ్యులు నరేంద్ర కృష్ణ, ఈ.డి నాగరాజు, జలవేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**ప్రభుత్వవిప్ గాంధీ**



స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వవిప్ గాంధీ, మంత్రి సత్యవతి రాథోడ్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 19, ప్రభాతవార్త : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకుని అరికెపూడి గాంధీ అధికారులను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉండలని అధికారులకు తెలియజేశారు. భారీ వర్షం దృష్ట్యా ముంపు ప్రాంతాలు మునిగిపోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని రక్షణ చర్యలు తీసుకోవాలని, మాన్‌సున్, ఎమర్జెన్సీ టీమ్స్‌లు అన్ని పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఎక్కడ సమస్య ఉంటే అక్కడికి వెళ్ళి పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలున, జాగ్రత్తలు తీసుకోవాలని, కరెంట్, మంచినీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా నాలాలో కూరుకుపోయిన చెత్త చెదారంను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని, మిగిలిపోయిన పనులను త్వరగా పూర్తి చేయాలని,నాలలకు రక్షణ చర్యలలో భాగంగా ఫెన్సింగ్ వేయాలని తెలిపారు. వర్షాలను దృష్టిలో పెట్టుకుని పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని గత వర్షాకాలంలో నాలా పొంగి ప్రవహించడం ద్వారా ఇండ్లలోకి నీరు ప్రవహించి, పరిసరాలు నీటమునిగిన పరిస్థితి విదితమే దీనిని దృష్టిలో పెట్టుకొని మళ్ళీ పునరావృతం కాకుండా పనులు చేపట్టాలని, నాలాలో పేరుకుపోయిన చెత్త మట్టిని పూడికతీత ద్వారా తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు తెలియజేశారు. ప్రజలు అందరూ భారీ ప్రవాహం సాఫీగా సాగేలా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు తెలిపారు.

**తిరుపతి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ**

తిరుమల తిరుపతి దేవస్థానంలో కొలువై ఉన్న కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ ఆయన సతీమణి శ్యామలాదేవి ఆదివారం దర్శించుకున్నారు. మంత్రి సత్యవతి రాథోడ్, ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యులు బేతి సుభాష్‌రెడ్డిలతో కలిసి గాంధీ దంపతులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, రాము తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు సాంకేతిక నైపుణ్యం

**పెంపొందించుకోవాలి : సినీ నటుడు మన్యం కృష్ణ**



చార్మినార్, మార్చి 19 ప్రభాతవార్త : బాలికలు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవటంతో పాటు సమాజంలోని పోటీని ఎదుర్కొని బాగా అభివృద్ధి చెందాలని సినీ నటుడు మన్యం కృష్ణ అన్నారు.పాతబస్తీ దూద్ బౌలిలోని అశ్రిత్ రెయిన్బో హోంలో ఆదివారం జరిగిన స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు ధై ర్యంతో కష్టాలను ఎదుర్కోవాలని తెలిపారు. స్కిల్ డెవలప్ మెంట్ గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రెయిన్బో కమ్యూనిటీ బెస్ట్ కేర్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ క్రాంతి కిరణ్, అశ్రిత సి.బి.సి.పి. కోఆర్డినేటర్ వి.పర్వతాలు, అశ్రిత హోం సిబ్బంది రామస్వామి, నాగమణి, అనిత, సుజాత, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లు



అఫ్జల్‌గంజ్, మార్చి19 ప్రభాతవార్త: మాసబ్ ట్యాంకు పోచమ్మబస్తీ ప్రజలు డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి 29వ ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా టిఎన్‌జిఓ విద్యాశాఖ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్ మాట్లాడుతూ గత 28 వారాలుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్నట్లు తెలిపారు. రాజా ్యంగంలో పొందుపర్చిన హక్కులు, భాద్యతలు నేటి యువత, యువకులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార క్రమంలో స్థానిక బస్తీ వాసులు అనిల్‌కుమార్, కొండ రవీందర్, ఎస్.వెంకటేష్, అనిల్‌శివ, మహేష్‌గౌడ్, నరేష్‌గౌడ్, పి.శ్రీనివాస్ , ఆర్.కె.సత్యనారాయణ, యాదయ్య, శ్రీహరి, అక్రమ్, గౌస్, ఖలీం, నర్సింగ్, అన్వర్, సత్యనారాయణ పాల్గొన్నారు

## టీఎస్పీఎస్సి పేపర్ లీక్ వ్యవహారంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**పిసిసి సభ్యులు డా.సత్యంశ్రీరంగం**



దీక్షలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 19, ప్రభాతవార్త : టీఎస్పీ ఎస్సీ పేపర్ లీక్ వ్యవహారంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని పిసిసి సభ్యులు డాక్టర్ సత్యంశ్రీరంగం డిమాండ్ చేశారు. టీఎస్పీ ఎస్సీ పేపర్ లీక్ సంబంధించి నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టిన కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండల కేంద్రంలోని శివాజీచౌక్ వద్ద నిరుద్యోగ నిరసన దీక్షలో పిసిసి సభ్యులు డా.సత్యంశ్రీరంగం ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యంశ్రీరంగం మాట్లాడుతూ కెసిఆర్ రాక్షస పాలనకు ఓ నిరుద్యోగి బలయ్యాడని, రాత్రింబవళ్ళు కష్టపడి గ్రూప్1కు ప్రిపేరైన సిరిసిల్లకు చెందిన నవీన్‌కుమార్ తాజా లీకేజీ పరినామాలతో తీవ్ర మనస్థాపానికి గురై ఉరికొయ్యకు వేలాడని, దీనికి కెసిఆర్‌పై హత్యానేరం కింద కేసు పెట్టాలని, ఆ కటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత ఆత్మస్థైర్యం కోల్పోకుండా పోరాటం చేయాలని, అందుకు కాంగ్రెస్ పార్టీ అండగా ఎప్పుడూ ఉంటుందని అన్నారు. టీఎస్పీ ఎస్సీ పేపర్ లీకేజ్ వెనకాల ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని, టీఎస్పీ ఎస్సీని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారని, టీఎస్పీ ఎస్సీ చైర్మన్‌ను వెంటనే తొలగించాలని అన్నారు. టీఎస్పీ ఎస్సీ పేపర్ లీక్ వ్యవహారంలో కెటీఆర్ రాజీనామా చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, నిరుద్యోగులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు.

## పార్టీకి నష్టం కలిగించే వ్యాఖ్యలు తగవు

ఎల్.బి.నగర్, మార్చి 19 ప్రభాతవార్త : పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యాఖ్యలు చేస్తూ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రాష్ట్ర యువ నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డి పై నిరాధారణ ఆరోపణలు చేయడం సరైంది కాదని, వెంటనే ఆ మాటలను వెనక్కి తీసుకోవాలని మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరేందర్ గౌడ్ మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకులు కొత్త మనోహర్ రెడ్డికి సూచించారు . ఆదివారం ఆర్కేపురంలోని గ్రీన్ హిల్స్ కాలనీ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీలో ఉంటూ సీనియర్ నాయకులపై ఆరోపణ చేయడం తగదన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే అంతర్గతంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. మీరు చేస్తున్న ఆరోపణలు ప్రతిపక్ష పార్టీలకు ఊతమిచ్చేలా ఉన్నాయని ఆ మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. కోట్లాది రూపాయల నిధులతో మంత్రి సబితా ఎంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఇండస్ట్రియల్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన జరిగిందన్నారు. మంత్రి సబితా వచ్చాక 68వేల పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందన్నారు. ఉద్యమకారులకు అనేక అవకాశాలు కల్పించారని, రాబోయే రోజుల్లో మరిన్ని అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ఉద్యమకారులను, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి వెంబడి వచ్చిన కార్యకర్తలందరినీ కలుపుకొని పార్టీ బలోపేతానికి మంత్రి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెంటూరి రవీందర్ రెడ్డి, నియోజక వర్గ కార్యదర్శి అంజయ్య ముదిరాజ్, నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర శ్రీనివాస్, బాలకిషన్, కంచర్ల శేఖర్, రమేష్ కురుమ, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో తెలుగుదేశంకు ప్రాధాన్యత పెరిగింది

**టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్‌గౌడ్**



ఇటంటింటికి తెలుగుదేశంలో పాల్గొన్న అరవింద్‌కుమార్‌గౌడ్ తదితరులు

ధర్నాచౌక్, మార్చి 19, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలుగుదేశం పార్టీకి ప్రాధాన్యత పెరుగుతోందని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ అభ్యర్థి నల్లెల్ల పద్మజ, డివిజన్ కోఆర్డినేటర్ ప్రదీప్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి ఆయన సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబాతో కలసి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు ఎమ్మెల్సీ స్థానాలలో తెలుగుదేశం గెలవటంతో తెలుగుదేశం పట్ల మంచి స్పందన ఉందని అర్థమవుతోందని అన్నారు. అదే విధంగా తెలంగాణలో కూడా రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావటం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. కల్వకుంట్ల కుటుంబం అధికారంలోకి వచ్చాక ప్రశ్నాపత్రాల లీకేజీలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రశ్నా పత్రాల లీకేజీ బాధ్యులను కఠినంగా శిక్షించాలని, టీపీఎస్సీ కార్యాలయాన్ని మూసివేయాలని, తెలంగాణ సర్వీస్ కమిషన్ రిజల్ట్స్ ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లీకేజీ వ్యవహారం పై వెంటనే సీబీఐ విచారణ చేపట్టాలని, దీనికి నైతికబాధ్యత ప్రభుత్వం వహించి, అధికారం నుండి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీనివాస్‌నాయుడు, నల్లెల కిషోర్, బాలరాజ్‌గౌడ్, రవీంద్రాచారి, సి.హెచ్.ప్రదీప్‌గౌడ్, విజయ్, సత్యనారాయణ, శక్తిప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

